# అడల్ట్స్ ఓన్లీ కథ



## కొంచెం టచ్‌లో ఉంటే చెప్తాను!

ముచ్చర్ల రజనీ శకుంతల

''ఏ... య్..నిన్నే''

''నన్నా...నిజంగా నన్నే?''

''నిజంగా నిన్నే''

''ఏంటీ''

''కొంచెం టచ్‌లో వుంటే చెపుతాను''

''సునామీలా చుట్టేస్తా వేంటి..ఉక్కిరిబిక్కిరి''

''ఇంకాసేపైతే ఊపిరాడదు''

''ఎందుకు...?''

''కొంచెం టచ్‌లో ఉంటే చెపుతాను''

★ ★ ★

''ష్..ట్..'' పదహారోసారి విసుక్కుంది ప్రణవి, బస్‌స్టాప్‌లో షెల్టర్ లేదు..ఎండ సరాసరి నడినెత్తికొచ్చి...తలమీదే సెటిలైన ఫీలింగ్.

హ్యాండ్ బ్యాగ్‌ని తలమీదుగా పెట్టుకుంది. ఆటో వాళ్ళ స్ట్రయిక్..అవతల ఒంటిగంటకల్లా హార్ట్‌బీట్ రెస్టారెంట్‌కు వచ్చేస్తానన్నాడు మొగుడు. క్షణం ఆలస్యమైనా...

నువ్వు లేని క్షణమొక యుగం..

నువ్వు రాని క్షణమొక నరకం..

మండుతున్నది ఈ దేహం..

దేవదాసువిరా అంటున్నది ఈ హృదయం..

అంటూ కపిత్వం చదివేస్తాడు. జుట్టు పీక్కుంటాడు..గెడ్డం పెంచేస్తాడు. ప్చ్..ఆయనకే మొచ్చినా పట్టలేం..ముద్దుగా విసుక్కుంది మొగుడ్ని.

తమ ఫ్రెండింటికి వెళ్ళొస్తానని వెళ్ళకున్నా బావుండేది. హాయిగా ఇద్దరూ కలిసి రెస్టారెంట్‌కు వెళ్ళి లంచ్ చేసేవాళ్ళు. తనో ఫూల్..స్టుపిడ్..ఇడియట్...తనను తనే తిట్టుకుంది.

అప్పుడొచ్చి ఆగిందో బైక్..

స్టయిల్‌గా వున్నాడు..

గ్రీకు వీరుడు బైక్ మీద వచ్చినట్టున్నాడు.

''ఎ..క్స్..క్యూ..జ్..మీ'' అన్నాడతను ప్రణవి వైపు చూసి.

ఒక్కక్షణం ఉలిక్కిపడి అతడి వైపు చూసింది.

అతను 'సె..క్స్..క్యూ..జ్..మీ..' అన్నట్టు వినిపించింది.

తన భ్రమ...అతనేమైనా కావాలనే టీజ్ చేసాడా... ఓరకంట అతని వంక చూస్తోంది.

''మిమ్మల్నే మి...స్..'' అన్నాడతను.

''సారీ..యూ ఆర్ మిస్టేకన్..అయామ్ నాట్ మిస్...మిసెస్..మిసెస్ ప్రణవీ సూర్య''

''ఓ..హ..యస్..యూ ఆర్ నాట్ మిస్...నేనే మిస్ అయ్యాను..''


''హలో..ఇఫ్ యు డోంట్ మైండ్..మీ బైక్ మీద లిఫ్ట్ యిస్తారా'' రిటార్ట్ యిస్తున్నట్టు అడిగింది.


'హా డేరింగ్!' అని గొణుక్కుంటూ-

''గుడ్ గ్రాస్పింగ్ పవర్..భలే కనిపెట్టారే'' అన్నాడు.

''దీనికి నేను పెద్ద కనిపెట్టవలసిందేముంది..రోడ్డు సైడు రోమియోలు, పోకిరీలు చేసే పనియిది''

''వ్వాట్? అరవై వేల బైక్..ఆరువేల డ్రెస్..పన్నెండు వేల బ్రాస్‌లెట్..పదిహేడేళ్ళ చదువు...నేను..నేను పోకిరీలా కనిపిస్తున్నానా..యూ ఆర్ ఇన్సల్టింగ్ మీ'' అతనన్నాడు ఉక్రో





## నమ్మకం

కొన్ని సీన్స్‌లో నటించాలంటే ఎంతో ఇబ్బందిపడతారు తారలు. అందుకే మనమీద మనకు నమ్మకం ఉంటే అలాంటివేవీ మనల్ని బాధించవు అంటోంది బెంగాలీ రసగుల్లా బిపాషా బసు. 'సినిమాల్లో కొన్ని సీన్స్‌లో నటించడం కష్టంగా ఉన్నా అవి తప్పవు కాబట్టి ఏదోలా వాటిని పూర్తిచేస్తాం. అందులోనూ లవ్ సీన్స్ అంటే చాలా ఇబ్బందిగా ఉంటుంది. కొన్ని సీన్స్‌ని ఛాలెంజింగ్‌గా తీసుకుంటే కాన్ఫిడెంట్‌గా చేయగలుగుతాం' అంటోంది బిపాషా. బిప్ ఇంతకీ ఆ సీన్స్ ఏమిటంట!

షంగా.

''చూడ్డానికి సిక్స్‌ఫీట్ వున్నట్టున్నారు.. కనీసం త్రీ ఫీట్ కామన్‌సెన్స్ వున్నా, పెళ్ళయిన అమ్మాయిని బైక్ వెనకాల కూచోండి.. లిఫ్ట్ యిస్తానంటారా?'' అడిగింది ప్రణవి.

''హ..లో.. లిఫ్ట్ యిస్తారా? అని అడగడానికి త్రీఫీట్ కామన్ సెన్స్ అక్కర్లేదు. వన్ ఫీట్ హ్యూమన్ సెన్స్ వుంటే చాలు... మానవత్వం... ఆటోలు స్ట్రయిక్.. బస్సులు రావు.. ఎండ మండిపోతోంది. అమ్మాయి శరీరం కందిపోతుంది. మీరు మిస్సా.. మిస్‌కు ఓ వత్తేసి మరో యస్ పెడితే మిస్సెస్సా అని నాకెందుకు.. మీ బాడీ మీ యిష్టం.. బై..'' అని బైక్ స్టార్ట్ చేయబోయేడు అతను.

ప్రణవి ఒక్క క్షణం ఆలోచించింది. ఓసారి క్రీగంట అతడి వైపు చూసింది. హ్యాండ్‌సమ్ పెర్సనాల్టీనే.

''హలో మిస్.. సారీ మిసెస్.. నేనేమీ ఆటోని కాదు.. వెయిట్ చేయడానికి, లిఫ్ట్ కావాలా.. వద్దా.. సే యస్ ఆర్ నో.. మీలాంటి అందమైన అమ్మాయిలు ఇంకా దొరక్కపోరు'' అంటూ అతని చూపులు అన్వేషించడం మొదలుపెట్టాయి.

అది కనిపెట్టింది ప్రణవి... లేటయితే అతను అన్నంత పనీ చేస్తాడని... వెంటనే అతని వెనకాలే ఎక్కి కూచుంది.

''పడిపోతారు.. కాస్త పట్టుకు్కూచోండి'' చెప్పి బైక్ స్టార్ట్ చేసాడు.

సపోర్ట్‌గా ఎలాంటి అరేంజ్‌మెంట్సూ లేవు... అతని నడుం పట్టుకోవాల్సిందే!

''నేనే బ్యాక్‌లో ఏమీ లేకుండా అరేంజ్ చేసుకున్నాను. నేనే మీ సపోర్ట్‌ని''

తీక్షణంగా అతని వైపు చూడబోయింది.

అతని వీపు మాత్రమే ఆమెకు కనిపిస్తోంది. ఏదో అనబోయింది. అతను స్పీడ్ బ్రేకర్ దగ్గరకి వేగంగా పోనిచ్చి, సడెన్‌గా బ్రేక్ వేసాడు.

'గుడ్ టచ్' అతననుకున్నాడు ఉద్వేగపడిపోతూ.

వెంటనే ప్రణవి సర్దుకుంది. కొద్దిగా వెనక్కి జరగబోయింది. అలా జరిగితే, కిందపడిపోతాననే అనుమానం వచ్చి ఆ ప్రయత్నం విరమించుకుంది.

''అన్నట్టు నా పేరు చెప్పడం మర్చిపోయాను. అయామ్ శ్రీ..'' అంటూ మరోసారి సడన్‌బ్రేక్ వేసాడు. ఆమె ఎంత బ్యాలెన్స్ అయినా.. తప్పలేదు.

''థాంక్యూ...'' అని ఒక్క క్షణం తల వెనక్కి తిప్పి ''గ్లాడ్ టు మీట్ యూ'' అన్నాడు చేయి వెనక్కి చాచి.

''ముందు బైక్ పోనిస్తారా.. అవతల మా ఆయన రెస్టరెంట్‌లో వెయిట్ చేస్తూంటాడు..''

భుజాలు ష్రగ్ చేసి ''ఓహ్.. మీ ఆయన కోసం వెళ్తున్నారా.. ఎక్కడికి వెళ్ళాలో చెప్పండి. నేను డ్రాప్ చేస్తాను.''

''హార్ట్‌బీట్ రెస్టారెంట్‌కు''

''హార్ట్‌బీట్.., మీ హార్ట్‌ని చూస్తుంటే.. వైన్ అండ్ వైన్ బీటింగే...'' అన్నాడు సమ్మోహనంగా నవ్వుతూ.

''ఛీ.. ఛీ.. అమ్మాయిల్తో యిలాంటి కామెంట్స్ చేయడానికి సిగ్గుగా లేదూ..''

★ ★ ★

హార్ట్ బీట్ రెస్టారెంట్.

''మీవారొచ్చినట్టు లేదు.. కంపెనీ యివ్వమంటారా.. జస్ట్.. మీ ఆయనొచ్చేవరకే..''

''నో థాంక్స్.. మీరిక వెళ్తే నేను మా ఆయనకోసం వెయిట్ చేసుకుంటాను''

''అంత కఠినంగా మాట్లాడకూడదు మిసెస్ ప్రణవీ సూర్యా.. బైక్ మీద లిఫ్ట్ యిచ్చాను. కనీసం కాఫీ అయినా ఆఫర్ చేయండి''

పాపం.. పోనీలే అని బేరర్‌ని పిలిచి కాఫీ చెప్పింది. లంచ్ టైంలో కాఫీ చెప్పిన ఆమె వంక బేరర్ అదోలా చూసి వెళ్ళిపోయాడు.

ఓ పక్కగా కూచున్న ఆమెను అలాగే చూస్తుండిపోయాడు శ్రీ. ఆమె నడుం భాగం మెరిసిపోతూ కనిపించింది.

''నడుం మడతలు పడితే, ఆమె మొగుడు అదృష్టవంతుడట''

ఆమె చురుగ్గా చూసింది.

''అలా అని మా ఆవిడ అంటూండేది'' కాస్త తగ్గి చెప్పాడు శ్రీ.

★ ★ ★

''కాఫీ తాగడం అయిపోయిందిగా.. మీరిక వెళ్ళొచ్చు'' అంది ప్రణవి.

''కాఫీ సరే..లంచ్ కూడా చేయిస్తారేమో నని...అయినా కాసేపు కంపెనీ యిస్తే ఏమైంది. ఏమండోయ్..నేనూ మీ అంత అందంగా వున్నాను. కాస్త టైమ్ స్పేర్ చేస్తే ఏమైంది..అయినా మీ ఆయనేమిటండీ....అందమైన బందరు లడ్డు లాంటి సారీ..సారీ..పాలకోవాలాంటి వైఫ్‌ను పెట్టుకొని..ఇంకా రాకపోవడమేంటి?''

''ఆయనంతే అదో టైపు. ఆయనకు పాలకోవాలు, బందరు లడ్డూలు కాదు సంతలో అమ్మే పీచు మిఠాయిలు, జీళ్ళు తినే టైప్..'' చెప్పింది.

''యూ ఆర్ రైట్..మా ఆవిడా అంతే..టూటీ ఫ్రూటీ లాంటి నన్ను వదిలేసి..బీచ్‌లో ముంతకిందప్పులాంటివి బావుంటాయండీ అంటుంది..వెర్రిమాలోకం..''

నవ్వింది ప్రణవి.

నవ్వాడు శ్రీ.

''మనకు భలే పార్టనర్స్ దొరికారు కదూ''

''యస్సెస్..ఇక్కడికి దగ్గర్లోనే మా యిల్లు..ఇఫ్ యు డోంట్ మైండ్..''

''నన్ను వచ్చి ఓ కాఫీ తాగి వెళ్ళమంటారు..అంతే కదా..ఎన్ని సినిమాల్లో చూడ్లేదు''

''గుడ్ సెన్సాఫ్ హ్యూమర్'' అన్నాడతను.

ఆమె మళ్ళీ అనుమానంగా చూసింది. అతను 'సెక్సాఫ్ హ్యూమర్' అన్నట్టు వినిపించింది. ఏంటో, తనకిలాంటి స్పెల్లింగ్ మిస్టేక్‌లు వినిపిస్తాయి.

★ ★ ★

''ఇదే మా బెడ్ రూమ్..తను ఏ.సి.లాంటి మొగుడ్ని వదిలేసి, ఫ్యాన్‌లాంటి ఫ్రెండింటికి వెళ్ళింది'' అని ఒక్క-క్షణం ఆగి, ఆమె వెన్గా వెళ్ళి ఆమె మెడ ఒంపులో తలపెట్టి..''వాహ్..క్యా మత్తు హై..'' అన్నాడు.

''తప్పుకదూ..ఇంక చాలు'' అందామె మెల్లిగా.

''తప్పేదు కదూ..'' అన్నాడతను ఇంకా మెల్లిగా.

''ఏం చేస్తున్నారు..''

''ఏమేమో..చూస్తున్నాను..''

''ఏయ్..నా చీర''

''బ్లడీ శారీ..ఐ హేట్ శారీ''

''ఏయ్! ఏం చేస్తున్నారు''

''చుట్టేస్తున్నాను..చలిని చంపేస్తున్నాను. కోరికను బ్రతికించేస్తున్నాను. వేడిని పుట్టించేస్తున్నాను''

''ఇంకా..'' అతని వీపు మీద నఖక్షత చిత్రం గీసి అడిగింది.

''కొంచెం టచ్‌లో వుంటే చెపుతాను''

''మొత్తం టచ్‌లోనే వున్నాను''

★ ★ ★

''ఎంత బావుంది..'' అందామె అతని జుట్టులోకి చేతులు పోనిస్తూ.

''ఎంత బావుంది?'' అడిగాడతను.

''సరిగ్గా సంవత్సరం క్రితం...ఇలానే రోడ్డు మీద కనిపించి నాకు లిఫ్ట్ యివ్వలేదూ... ఆ తర్వాత నాతో పరిచయం పెంచుకునే నెపంతో రెస్టరెంట్‌కు తీసుకు వెళ్ళి..ఆ తర్వాత మీ యింటికి ఇన్వయిట్ చేసి, మీ ప్రేమ సంగతి చెప్పలేదూ.. పెళ్ళికి ప్రపోజ్ చేయలేదూ.. సరిగ్గా సంవత్సరం తర్వాత...మన పెళ్ళి రోజున ..ఈ రోజున అదే గుర్తు చేస్తూ..అప్పటి అనుభూతులకు ప్రాణం పోస్తూ లిఫ్ట్ నాటకంతో..మళ్ళీ కాలాన్ని సంవత్సరం వెనక్కి- తిప్పి, అనుభవాల దొంతరను, అనుభూతి దోసిళ్ళల్లో తీసుకువచ్చారు. కొంచెం టచ్‌లో వుంటే చెపుతానని..మొత్తంగా నా మనసునే టచ్ చేసారు... మన మ్యారేజ్ డేకు మీరిచ్చిన గొప్ప గిఫ్ట్...థాంక్యూ..శ్రీ..'' అంది అతన్ని చుట్టేసి.

''ఏయ్! ఏం చేస్తున్నావు?''

''కొంచెం టచ్‌లో వుంటే చెపుతాను'' అంది అతడ్ని ఉక్కిరిబిక్కిరి చేస్తూ.

☆


పెండ్లికి ముందు - పెండ్లి తర్వాత

గుప్తరోగములన్నింటికి, శాస్త్రీయమైన పద్ధతిలో అసమానమైన చికిత్స, సుఖమయమైన దాంపత్య జీవితం కొత్త యవ్వనం కొరకు సంప్రదించండి



అఖిల భారత ఖ్యాతి గాంచిన
డా|| రాయ్
సెక్స్ స్పెషలిస్టు, రిజిస్టర్డ్ నం. 496
ESTD-1950

+ శీఘ్రస్కలనము
+ సంతానం లేని వారు
+ నరముల బలహీనతకు ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన అధునిక పరికరముల ద్వారా చికిత్స చేయబడును

డా|| రాయ్స్ క్లినిక్

సంప్రదించు వేళలు: 11 AM to 3 PM సా|| 5 PM to 9 PM
ఆదివారము 11 AM to 3 PM

సెంట్ మేరీస్ రోడ్, మనోహర్ టాకీస్ ప్రక్కన,
రైల్వే స్టేషన్ దగ్గర, సికింద్రాబాద్-03
Tel: 27807796 / 27717839

అలంకార్ థియేటర్ ఎదురుగా, గాంధీ నగర్,
విజయవాడ 3 ఫోన్: 0866 - 2574658.